## పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం : ఏఎస్పీ

రాజంపేట,అక్టోబర్ 31 ప్రభాతవార్త


ర్యాలీలో పాల్గొన్న ఏఎస్పీ మనోజ్ రాంనాథ్ హెగ్డే

పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రాంనాథ్ హెగ్డే అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని రాజంపేట పోలీసులు ఆర్అండ్‌బి బంగ్లా నుండి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసులు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూపోలీస్ విధుల నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వారు చిరస్థాయిగా నిలుస్తారన్నారు. వారి సాహసం సదా స్ఫూర్తిదాయకమని కొనియాడారు.విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం అని అన్నారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిత్యం ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ సిఐ నాగార్జున, మన్నూరు సిఐ ప్రసాద్ బాబు, పట్టణ ఎస్ఐ వెంకటేష్ , పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్

# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 01 నవంబర్ 2025



పెనుగొండకు వాసవి మాత పెనుగొండగా మార్చమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందిస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డ్నూడే రాకేష్

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

కడప, అక్టోబర్ 31, ప్రభాతవార్త :

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల ప్రమోషన్‌కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.పారిశ్రామిక అభివృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27, 2024-29 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 24 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 2.75 కోట్లు రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా.. ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రూ.67.62 లక్షల మేర రాయితీల మంజూరు ఆమోదం తెలిపారు.




ఉద్యం రిజిస్ట్రేషన్‌లపై 14 అవగాహన వర్క్ షాపులు..

ప్రభుత్వం అనేక ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన నిమిత్తం ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందేలా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ఉద్యం రిజిస్ట్రేషన్‌లపై 14 వర్క్‌షాపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్‌కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి,లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్పిడిసీఎల్ శాఖల అధికారులు,ఏపీఐఐసీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమంపై అవగాహన

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి, అక్టోబర్ 31: ప్రభాతవార్త



"మీ డబ్బు మీ హక్కు" కార్యక్రమం ద్వారా క్లైమ్ చేయని నగదు పై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తన చాంబర్లో "మీ డబ్బుమీ హక్కు" అనే నినాదంతో లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంకు వారు రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో భారతదేశ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు తమ పేరుతో ఉన్న క్లైమ్ చేయని ఖాతాలు లేదా ఇతర ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు బీమా కంపెనీలలో పాలసీల ద్వారా షేర్లలో ఇన్వెస్ట్మెంట్ చేయడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటున్నారని, అయితే కొన్ని సందర్భాలలో ఖాతాదారుల ఆర్థిక ఆస్తులు పరిపక్వతకు వచ్చిన తర్వాత అవి ఖాతాదారులకు అందకపోవడానికి చిరునామా మార్పు లేదా నామిని లేకపోవడం వంటివి ముఖ్య కారణాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కారణాల వల్ల పెద్ద మొత్తంలో నగదు బీమా సంస్థలు బ్యాంకులలో క్లైమ్ చేయకుండా ఆగిపోయి ఉన్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ఆర్బిఐ, సెబి, ఐఆర్డిఏఐ లు సమన్వయంతో మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. సరైన డాక్యుమెంట్లను సంబంధిత బ్యాంకులలో సమర్పించి క్లైమ్ చేయని నగదును తిరిగి పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం ఆంజనేయులు మరియు ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది వన్నూరు భాష పాల్గొన్నారు.

## అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

గుంతకల్ రైల్వే డివిజనల్ ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి

రాజంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త


సమావేశంలో పాల్గొన్న రైల్వే అధికారులు

అమృత సంవాదం పథకం క్రింద రాజంపేట రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని గుంతకల్ రైల్వే డివిజనల్ ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అమృత సంవాదం క్రింద ఎంపికైన రాజంపేట రైల్వేస్టేషన్‌ను ప్రయాణికులకు మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించే విషయమై డివిజనల్ ఇంజనీర్ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ రాజగోపాల్ రెడ్డి, ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాసులు, ఏడియన్ వాసుదేవనాయుడు శుక్రవారం సమావేశం నిర్వహించారు. గుంతకల్లు రైల్వే డిఆర్పిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేటకు మంజూరైన 20 కోట్ల రూపాయల ద్వారా రైల్వే స్టేషన్ నందు ఎస్కలేటరు, లిఫ్టు, నీటి కుళాయిల సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా టికెట్ కౌంటర్ నందు అదనంగా ఒక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా రాజంపేట పట్టణం నందు సాంప్రదాయంగా వైభవంగా జరిగే బలిజపల్లి గంగమ్మ జాతర సారే కు ఇబ్బంది కలగకుండా ట్రస్ పాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రైల్వే స్టేషన్ ఆనుకొని అండర్ బిడ్జి పనులు పూర్తి చేయాలని కోరారు. రైల్వే రెస్ట్ రూమ్స్, అదనపు స్టాపేజెస్ ,పార్సల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట రామాలయం పుణ్యక్షేత్రం నందు ప్లాట్ఫాం షెల్టర్, అదనపు స్టాపేజెస్ కల్పించాలని కో. రైల్వే కోడూరులో ఆర్చ్, అండర్ ప్రాసెస్ బ్రిడ్జిల నందు విద్యుదీకరణ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అరుణాచలం, వైద్య సదుపాయం కొరకు విఎంసి హాస్పిటల్ సులువుగా ప్రయాణించుటకు గుంటూరు ఎక్స్ప్రెస్ ను తీరునామలైకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. నందలూరు స్టేషన్ నందు వాటర్ పాయింట్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నంద్యాల రేణిగుంట డెమో సెట్టిగుంట, పుల్లంపేట స్టాపేజ్ కల్పించాలని సూచించారు. ఓబులవారిపల్లి రైల్వే స్టేషన్ లో హరిప్రియ ఎక్స్ప్రెస్, తిరుమల ఎక్స్ప్రెస్, రాయలసీమ ఎక్స్ప్రెస్ ను ఆపాలని, నందదలూరు నందు వెంకటాద్రి ఎక్స్ప్రెస్ ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో, అన్నమయ్య జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ సనిసెట్టి నవీన్ కుమార్, సీసీ జనార్ధన్ రెడ్డి, ఐఓ డబ్ల్యు దినేష్ రెడ్డి, స్టేషన్ మాస్టర్ గోపీనాథ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారు నివాసాన్ని పరిశీలించిన పురాతన శాఖ అధికారులు

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 31, ప్రభాతవార్త



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 400 సంవత్సరాల క్రితం నివసించిన గృహం ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు పడిపోగా ఆ నివాసాన్ని పురాతన వారసత్వ చారిత్రక కట్టడాలు పునర్నిర్మానాలు చేయడానికి ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ వారు లయన్ చిన్నపరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గౌరీ శంకర్ దెబ్బతిన్న నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహం శిథిలం తర్వాత ఆ పురాతన అనుభూతి భక్తుల్లో అలాగే ఉంచేలా చేపట్టాలని పూర్వపు మఠాధిపతి కుమారులు , కందిమల్లాయపల్లి పుర సంస్థాన గ్రామ ప్రజలు, భక్తులు అభిప్రాయాలను తీసుకొని త్వరలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వీరంభట్లయ్య స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్పార్ శ్రీనివాసులురెడ్డి, పూజ శివయ్య యాదవ్, పూర్వపు మేనేజర్ కుమారుడు పిపిఎన్ ప్రసాద్, బోలా శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

.. రిలే నిరాహార దీక్షకు మైనారిటీల మద్దతు

పీలేరు అక్టోబర్ 31 ప్రభాతవార్త:


మద్దతు తెలుపుతున్న ముస్లింలు

పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ ప్రజా, విద్యార్థి సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మైనారిటీలతో పాటు వైకాపా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు పలికారు. పీలేరు నాలుగు రోడ్ల కూడలిలో పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు అల్లావుద్దీన్, షౌకత్ అలీ, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర చక్రధర్, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత తేజ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజనను ఎలా చేపట్టారో, అదే పరిపాలనా సౌలభ్యం కోసం డివిజన్ కేంద్రాల ఏర్పాటు కూడా చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. పీలేరు మండలానికి మదనపల్లి డివిజన్ కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరం ఉందని, గతంలో కూడా ఈ ఇబ్బందిని ఈ మండల ప్రజలు అనుభవించారని, ఇప్పుడు రాయచోటి డివిజన్ కేంద్రానికి కూడా 60 కిలోమీటర్ల దూరం ఉందని అన్నారు. అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిచేసే క్రమంలో కూటమి ప్రభుత్వం మా మనోభావాలను, సౌకర్యాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీలేరు రెవెన్యూ డివిజన్ కేంద్రం ప్రకటించే విషయంలో స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందించి తమకు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. గత ప్రభుత్వంలో నాయకులు తమ సొంత ప్రయోజనాల కోసం జిల్లా విభజన చేసినట్లుగా కూటమి ప్రభుత్వం చేయకుండా నిస్వార్థంగా పీలేరు చుట్టూ పది మండలాలకు రెవిన్యూ డివిజన్ అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటూ పీలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని వారు మరోసారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ నడిమి కండ్రిక సుధాకర్, ముస్లిం మత పెద్దలు, ఎండిపిఎస్ రాష్ట్ర నాయకులు ముల్లంగి చంద్రయ్య, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మల ధరణి కుమార్, మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుర్రం నారాయణ, చీకటిపల్లి రామాంజులు, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఎద్దుల మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, డీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు మాలతోటి నరేష్, దళిత నాయకులు తిమ్మయ్య ,ప్రసాద్, వగళ్ల ఆంజనేయులు, నక్క వెంకటరమణ, నాగలేష్, అమృతపురి మల్లికార్జున పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సూచనలు

మైదుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



కెవికె వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త అధిపతి ఎం. బాలకృష్ణ మరియు మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి గ్రామ ఉద్యాన సహాయకులతో మైదుకూరు మండలంలోని వేపరాళ్లపల్లి, గొల్లపల్లి, వెంకటాపురం, గ్రామాలను సందర్శించి అరటి, పసుపు, చామంతి, పంటలను పరిశీలించి తుఫాను నష్ట తీవ్రతను అంచనా వేశారు. నష్టపోయిన రైతు సోదరులకు పంటలకు సంబంధించిన నష్ట నివారణ చర్యలను తెలియజేశారు. అరటిలో తోటలలో నిలువ ఉన్న నీటిని వీలైనంత త్వరగా నీరు తీసివేయాలి. చెట్టు ఒక్కింటికి 100గ్రా యూరియా 80 గ్రా పొటాషియం ఎరువులను వేసుకోవాలని సూచించారు. అలాగే పసుపు పంటలో నిలువ నీటిని బయటకు పంపి రెండు నుండి మూడుసార్లు 0.5 వై. పొటాషియం నైట్ లో ద్రావణం ను వారం వ్యవధిలో పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 5గ్రా నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచ్చికారి చేయాలి. నేల ఆరవ తర్వాత మొక్కలు బాగా పెరగడానికి ఎకరానికి 50 కిలోల యూరియా 40 కిలోల మార్కెట్ ఆఫ్ పోటాష్ మరియు 250 కిలోల వేప పిండి ఎరువులను వెయ్యాలి. చామంతిలో వేరు కుళ్ళు నివారించడానికి బై టాక్స్ 370/లో లేదా కా ఫ్ టాన్ 3గ్రాతో నీటిలో కలిపి మొదళ్ళు తడిపేట్లు పిచికారి చేయాలి. ముఖ్యంగా నిలువ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన అధికారులతో పాటు సంబంధించిన గ్రామాల రైతుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేటి నుంచి బ్రహ్మంగారి 417వ జయంతి మహోత్సవములు

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 31 ప్రభాతవార్త



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సప్త ద శోత్తర ( 417వ) జయంతి మహోత్సవములు దేవదాయ శాఖ కమిషనర్ రామ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. నేటి శనివారం నుంచి 3వ తేదీ సోమవారం వరకు జరుగుతాయి. శనివారం కార్యక్రమాలు శ్రీ స్వామివారి సుప్రభాత సేవ ,పారాయణం వేద స్వస్తి, ఉపనిషత్తులు, మహాగణపతి పూజ, గోపూజ, మహా సంకల్పం వాస్తు హోమం ,అఖండ స్థాపన , ప్రధాన కలశ స్థాపనం, హరికథా కాలక్షేపం, రెండవ తేదీన ఆదివారం కార్తీక శుద్ధ ద్వాదశి శ్రీ స్వామి వారు అవతరించిన పవిత్ర సుదినం సందర్భంగా 417 కలశ ము లతో అత్యంత వైభవంగా ఊరేగింపుగా పార్కు నందు ప్రతిష్ఠించిన శ్రీ స్వామివారి శిలా మూర్తికి పంచామృత విశేష క్షీరాభిషేకం రేయిస్తారు, అలాగే రాత్రికి శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తారు, మూడవ తేదీ సోమవారం పూర్ణాహుతి ,ప్రసాద వినియోగంతో ముగుస్తాయి .తాత్కాలిక ఆధ్వరులు ఈ కార్యక్రమాలు ఆచార్య శ్రీ ఇ దమ కంటి జనార్ధన శివాచార్య , శ్రీ పదమకండ్ల వెంకటాచార్యులు, శ్రీ పోలేపల్లి రామబ్రహ్మం నిర్వహిస్తారు. ఇప్పటికే వచ్చిన భక్తులకు చలువు పందిర్లు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం విద్యుత్ దీపాల అలంకరణలతో అలంకరించారు. ప్రత్యేక క్యూలైన్ అన్నదానం కార్యక్రమం పలు సాంస్కృతి కార్యక్రమాలు వారు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

## విత్తన పంపిణీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జెడిఎ

వీరపునాయినిపల్లి అక్టోబర్ 31, ప్రభాత వార్త :

వీరపునాయనపల్లె మండలం యన్.పాలగిరి గ్రామంలో ప్రభుత్వం 25 శాతం రాయితీతో అందించే శనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడు తూసబ్సిడీలో అందించే శనగ విత్తనాలు యొక్క నాణ్యత ను ఆయన పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి రైతులతో విత్తనాలు యొక్క నాణ్యత గురించి చర్చించారు.నాణ్యమైన విత్తనాన్ని మాత్రమే ప్రభుత్వం అందిస్తుందని, విత్తన నాణ్యత లో ఎటువంటి రాజీ పడాల్సిన అవసరం లేదని, విత్తనాలు సంబంధిత రైతు సేవా కేంద్రానికి చేరినప్పుడు ఒకసారి రైతులు విత్తనాలను పరిశీలించుకున్న తర్వాతే విత్తనాలు తీసుకోవాలని కోరారు. మండలానికి ఇదివరకే 2400 క్వింటాల శనగ విత్తనం మంజూరు చేశామని, అదనంగా మరొక 300 క్వింటాల విత్తనం మంజూరు చేశామని తెలిపారు.అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో సాగు పద్ధతుల పైన రైతులతో చర్చించి, ఎంత మోతాదులో విత్తనం వేసుకోవాలి, ఎరువుల మోతాదు వంటి వాటి గురించి రైతులకు సూచనలు చేశారు.రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమలో మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబు, వ్యవసాయ సహాయకులు స్వప్న, శశికళ మరియు రైతులు పాల్గొన్నారు.



## సాంప్రదాయానికి ప్రతీక ఉరుసు మహోత్సవం

టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

రాజంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త


ఉరుసుకు చాదర్ తీసుకు వెళుతున్న జగన్మోహన్ రాజు

సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక ఉరుసు మహోత్సవమని, గ్రామాల్లో అనాదిగా ఉరుసు మహోత్సవాలు జరుగుతున్నాయని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం నందలూరులో ఉరుసు మహోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టంగుటూరు రోడ్ లో ఉరుసు మహోత్సవ నిర్వహణ కమిటీ అజం భాష, మహబూబ్ బాషాలు చమర్తి జగన్మోహన్ రాజుకి ఘన స్వాగతం పలికారు. ఉరుసు మహోత్సవానికి జగన్మోహన్రాజు చాదర్ సమర్పించారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నందలూరు మండలంలో ఉరుసు మహోత్సవంలో పాల్గొనడం ఎంతో అందంగా ఉందన్నారు.ప్రతి వేడుక ఎంతో ప్రత్యేకమైనదని, ఉరుసు మహోత్సవ నిర్వహకులు ఎంతో గొప్పగా ఈ వేడుకలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, సర్పంచ్ చుక్కా యానాది, సుధీర్, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు శివ, సర్పంచ్ రాము, గంగాధర్, సురేష్, సుబ్బనరసయ్యా, నారపశెట్టి శివ, అల్తాఫ్, మస్తాన్, జానీ, రహీం, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మమ్మురంగా పారిశుద్ధ్య పనులు.

చిట్వేలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ చిట్వేలి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాను మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుఫాను వల్ల శింగనమాలవీధి దర్గా,డాక్టర్ చంద్ర, మసీదు మరియు వైయస్సార్ సర్కిల్ వద్ద నిలిచిన వర్షపు నీటిని తొలగించి, బ్లీచింగ్ పిచికారి చేయించమన్నారు.ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో దుర్వాసనతో కూడిన వ్యర్థపదార్థాలను తొలగించి,పూర్తిస్థాయిలో బ్లీచింగ్ చెల్లించామన్నారు. దోమల ఉధృతి నివారణతో పాటు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలను చేపడతామన్నారు. పంచాయతీ ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తామని ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణయ్య,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విధ్యార్థులు చిన్న వయసులోనే దేశభక్తిని అలవరచుకోవాలి

వేంపల్లి: అక్టోబర్ 31 (ప్రభాత వార్త)):



విద్యార్థులు చిన్న వయసులోనే దేశభక్తిని, ఐక్యతా స్ఫూర్తిని అలవరచుకోవాలని వేంపల్లి సీఐ నరసింహులు తెలిపారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని వేంపల్లిలో ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు వేంపల్లి సీఐ నరసింహులు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుండి హనుమాన్ జంక్షన్ వరకు ఐక్యతా పరుగును నిర్వహించారు. అనంతరం సిఐ నరసింహులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచారని, ఆయన చూపిన మార్గంలో నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు దేశ భక్తి, ఐక్యతా స్ఫూర్తిని మనసులో నింపుకోవాలని, చిన్న వయసులోనే సమాజ సేవా భావం పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం సిఐ నరసింహులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు కలిసి పోలీస్ స్టేషన్ వద్ద సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఉల్లి పంటను పరిశీలించిన ఉద్యానవణ అధికారి

దువ్వూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నీలాపురం, మదిరేపల్లె, చిన్న సింగన పల్లె గ్రామాల్లో శుక్రవారం కేసీ ఉల్లి పంటను ఉద్యానవన శాఖ అధికారి రామకృష్ణ పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు తగ్గిన నేపథ్యంలో నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముందుగా ఉల్లిపంటలో ఉన్న మురికి నీరును సాధ్యమైనంత తొందరగా బయటికి వెళ్లే విధంగా చూడాలన్నారు. అలాగే పొలంలో మొక్కల వయసు 45 రోజులు ఉన్నట్లయితే పైపాటుగా ఎకరాకు 60 కిలోల యూరియా, 20 కేజీల పోటాష్ వేయాలని సూచించారు. వారానికి రెండు, మూడు సార్లు ఐదు గ్రాములు పోటాష్, నైట్రేట్ కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

బద్వేలు, అక్టోబర్31 , (ప్రభాత వార్త):



బద్వేలు పట్టణంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదదేశాన్ని ఏక ఖండంగా తీర్చిదిద్దిన ఘనత పటేలు దక్కుతుందన్నారు. స్వాతంత్ర్య అనంతరం దాదాపు 560 రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసి ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన రాజ్యాలపై దండెత్తలేదు కానీ రాజరికంపై దండెత్తారని ఆయన ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కాశినాయన మండల టీడీపీ నాయకులు పోలిరెడ్డి పాల్గొన్నారు.

## పటేల్‌కు నివాళులర్పించిన విద్యార్థులు..

సుండుపల్లె, అక్టోబర్ 31, ప్రభాతవార్త :



స్వాతంత్ర సమర యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు నాగార్జున తెలిపారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన దేశానికి చేసిన సేవలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అలాంటి మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఒక్కటిగా చేసి ఆయన చేసిన పోరాటానికి నిదర్శనంగా విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు శాపం

పులివెందుల అక్టోబర్ 31 ప్రభాత వార్త :



స్వచ్ఛందంగా సంతకాల చేస్తున్న ప్రజలు

మెడికల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారుతుందని, వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పులివెందుల మున్సిపాలిటీ 27 వ వార్డ్ నగరిగుట్ట నందు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలకార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ 27 వ వార్డ్ నాయకులు నగరిగుట్ట నాగరాజు, కౌన్సిలర్ షేక్ రజియాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరిగుట్ట శ్రీ రామ మందిరం నందు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించడంతో వారే స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మునిసిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, చంద్రమోళి, చిన్నప్ప,రసూల్, పార్నపల్లి కిషోర్, కోడిరమణ, హాల్ గంగాధర్, సంపత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## గౌతమి కళాశాల విద్యార్థినిల ర్యాలీ

ప్రొద్దుటూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త




ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా కళాశాలలో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకాని పట్టణంలోని రాజీవ్ సర్కిల్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు పటేల్ జయంతి సందర్భంగా ఖియూనిటి మార్చ్ ఏక్ భారత్ ఆత్మ నిర్భర భారత్" కారక్రమంలో భాగంగా గౌతమి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలు జిల్లా స్థాయి పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు. మన జాతీయ ఐక్యతని కాపాడడంలో వల్లభాయ్ పటేల్ కీలక పాత్రను పోషించారన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు జాబీర్, అలీ, విజయమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు స్వరూప్, శ్రీనివానులు, సింధూజ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పటేల్ సేవలు స్ఫూర్తిదాయకం

మైదుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో భారత ఐక్యత శిల్పి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ అధ్యక్షత వహించగా, చరిత్ర విభాగం అధ్యాపకులు డా. పి. రామేశ్వర్ రెడ్డి ప్రధాన వక్తగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.వి. కృష్ణారెడ్డి సమన్వయం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పమాల తో అలంకరించి, ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించబడింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ సమైక్యతకు అచంచలమైన పునాది వేశారు. స్వాతంత్రం అనంతరం దేశంలోని 526కు పైగా చిన్న చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం దేశ చరిత్రలో విశిష్ట స్థానం పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించి ఘన నివాళులర్పించారు.

## జాతీయ ఐక్యత, సమగ్రతకు ప్రతీక వల్లభాయ్ పటేల్

పీలేరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త:

జాతీయ ఐక్యత, సమగ్రతకు ప్రతీక భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసులురెడ్డి అన్నారు. వల్లభాయ్ పటేల్ 150వ జయంతి. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్సీసీ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం 562 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశానికి మొదటి హోం మంత్రిగా, ఉప ప్రధానిగా, సమాచార. ప్రసారాల శాఖ మంత్రిగా విశేష సేవలందించారని కొనియాడారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అధికారి డాక్టర్. వెంకటరమణయ్య, సీనియర్ అధ్యాపకులు వెంకటరత్నం, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపార్ సుధాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

పీలేరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవంను పీలేరులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ కార్మికులకు ఇబ్బంది కల్గిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి. 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. అసంఘటిన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆయాల యూనియన్ జిల్లా కార్యదర్శి డి. యశోద, పి. వెంకటరత్న, నీలావతి, రెడ్డెమ్మ, లత, ధర్మమ్మ, సావిత్రమ్మ. నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 106వ వ్యవస్థాపక దినోత్సవం

మైదుకూరు ,అక్టోబర్ 31, ప్రభాతవార్త:



ఏ.ఐ.టి.యు.సి 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం,ఏపీ పీడిటి ఎంప్లాయిస్ యూనియన్, ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఆటో డ్రైవర్స్ యూనియన్, సంఘాల నాయకులు బి. పీరయ్య, టి. మునయ్య, ఈశ్వరయ్య, నారాయణ, ఖాదర్, మల్లేష్, కమాల్ భాష ల నాయకత్వన ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం 1920 అక్టోబర్ 31న ఏఐటీయూసీ ఆవిర్భవించి నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించిందని, స్వాతంత్ర్య భారతదేశంలో కార్మికుల, ఉద్యోగుల, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం నిత్య పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిన ఘనమైన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్. షా వల్లి, డి. సుబ్బరాయుడు, ఆయా యూనియన్ల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సిడిసి ఈబి సెక్రటరీగా గంగాధరం

పీలేరు అక్టోబర్ 31 ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా ఉమ్మడి పతిక్ష విభాగం సిడిసి ఈబి సెక్రటరీగా తాటిపర్తి గంగాధరంను నియమిస్తూ జిల్లా విద్యా శాఖాధికారి సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీచేశారు. తాటిపర్తి గంగాధరం ప్రస్తుతం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జంగం పల్లి, పీలేరు మండలం పధానోపాధ్యాయులుగా మరియు ప్రధానోపాద్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా పనిచేయు చున్నారు. ఈ సందర్భంగా గంగాపురం మంట్లాడుతూ డిసి ఈబీ సెక్రటరీగా నియమించినందుకు జిల్లా విద్యాశాఖాదికారి గారికి ధన్యవాదములు తెలియజేశారు. తనకు అప్పడించిన పరీక్షల నిర్వహణ) కు సంబందించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా విధులు సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాల విద్యాభివృద్ధికి పాటుపడతానని తెలియజేశారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలి

సుండుపల్లె, అక్టోబర్ 31, ప్రభాతవార్త :

రాయచోటి కి అన్యాయం జరగదని సీఎం చంద్రబాబు నాయుడు 2024 రాయచోటి ఎన్నికల బహిరంగ సభలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు సుండుపల్లె నివాసి యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శుక్రవారం ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. తాజాగా అన్నమయ్యజిల్లా కేంద్రంగా రాయచోటిని కాకుండా రాజంపేటకి మారుస్తురన్న వార్తలు నిజం కాకుండా మాజీ సిఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయచోటి ప్రాంత రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,మేధావులు ప్రజాప్రతినిధులు గళం విప్పాలని కోరారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణయం తీసుకోవద్దని డిమాండ్ చేశారు.

## పటేల్ జయంతి సందర్భంగా విజయవంతమైన 3 కే

బద్వేలు ,అక్టోబర్ 31, ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సిఐ కృష్ణయ్య ల ఆధ్వర్యంలో 3 కే రన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గా మిలటరీ అకాడమీకి చెందిన సభ్యులతో పాటు నాగభూషణం, వీరారెడ్డి కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారన్నారు. ఇందులో భాగంగా గెలుపొందిన పలువురికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు సంబంధించి పలువురికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త :



గవర్నమెంట్ హాస్పిటల్‌లో శానిటేషన్ కార్మికులుగా పనిచేస్తున్న 65 మందికి 4 నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని, వారికి రావలసిన నాలుగు నెలల జీతాలు కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి తక్షణమే ఇవ్వాలని గవర్నమెంట్ హాస్పిటల్ యూనియన్ సిఐటియు అనుబంధ గౌరవాధ్యక్షుడు రాఘవ శుక్రవారం హాస్పిటల్ సూపరెంటెంట్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే కొంతమంది కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయలేదని వారికి కూడా అమలు చేయాలని కార్మికులకు నెల నెల జీతాలు ఇవ్వాలని, కార్మికులకు సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఉంటే ఇంతవరకు యూనిఫామ్ కూడా ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ యూనియన్ అధ్యక్షులు రత్తమ్మ, ప్రధాన కార్యదర్శి కళావతి,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహులు,కోశాధికారి మహేష్, సహాయ కార్యదర్శి గంగాధరు, కమిటీ సభ్యులు మల్లి, ప్రసాద్,దస్తగిరి, దేవి, దుర్గ,మల్లమ్మ, జ్యోతి కార్మికులు పాల్గొన్నారు.

## వేంపల్లి చైతన్య హైస్కూల్ విద్యార్థి ప్రతిభ..

వేంపల్లి: అక్టోబర్ 31 (ప్రభాత వార్త):



అక్టోబర్ 30న నిర్వహించిన ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి అండర్-17 బాలికల చెస్ పోటీలలో వేంపల్లి చైతన్య హైస్కూల్ విద్యార్థిని తలారి తనుశ్రీ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి తన ప్రతిభను ప్రశంసిస్తూ క్యాష్ ప్రైజ్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ, నవంబర్ 7 నుండి 9 వరకు పార్వతీపురం మన్యం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ టోర్నమెంట్లో తలారి తనుశ్రీ పాల్గొననుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయంలో సహకరించిన ఉపాధ్యాయులు మరియు పిఈటి మాస్టర్ కి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## పటేల్ 150వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త



భారతదేశ ఉపప్రధాని మరియు ప్రథమ హోం శాఖామంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ జయచంద్ర రెడ్డి, కళాశాల డీన్ కెవి రమణయ్య కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సర్దార్ 1875లో గుజరాత్ లోని కేడ జిల్లా నందియా గ్రామంలో జన్మించారని, ఇండియన్ గవర్నమెంటి ప్రపంచంలోనా ఎత్తైన విగ్రహం 420 అడుగులతో ఖిస్టాచు ఆఫ్ యూనిటీ ఖి కి గుర్తుగా ఏర్పాటు చేసి జాతికి అంకితం చేశారన్నారు. భారతదేశం విచ్ఛిన్నం కాకుండా 565 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో ముఖ్య పాత్ర పోషించాడన్నారు.

## తుఫాన్‌తో లబో దిబో మంటున్న రైతులు

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



తుఫాన్ బాధితుల పోరుమామిళ్ల మండలం కుందువారిపల్లె నుండి కవలకుంట్ల వరకు 10 గ్రామాలను భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం కడప జిల్లా కమిటీ బృందం వెంట శుక్రవారం పోరుమామిళ్ల సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం వెళ్లి మొంథా తుఫాన్ బాధితుల రైతులను పరామర్శించారు. రైతులతో సిపిఎం పార్టీ బృందం వారితో మాట్లాడినప్పుడు రైతులు చెప్పినటువంటి వారి కష్టాలు వారి బాధలు పోరుమామిళ్ల చెరువు క్రింద తొమ్మిది గ్రామాలైన టేకూరు,కొండుగారిపల్లే, కొత్తూరు తిరువెంగళపురం టేకురుపేట సూరి సిద్దుపల్లే తిమ్మారెడ్డిపల్లె దాసరి పల్లె కవలకుంట్ల గ్రామ పరిధిలో 1200వందల ఎకరాల పట్టాభూమి సుమారు 500 మంది చిన్న సన్నకారు రైతులు 1997 వరదల్లో తీవ్రంగా నష్టపోయినప్పుడు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టేకురుపేట సందర్శించి నష్ట పరిహారం ఇస్తామని మీ భూములు ప్రభుత్వమే కొనుగోలు చేసి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ మూడు దశాబ్దాలు పూర్తి అయినప్పటికీ నెరవేరలేదన్నారు.

## సేవలు అభినందనీయయం

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు క్రిష్ణ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కడప కలెక్టరేట్ ఆవరణంలోని జిల్లా వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయం లో సహాయ సంచాలకులు క్రిష్ణ కిషోర్ వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ని అభినందిస్తూ ఉత్తమ ప్రశంస పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ దీన పరిస్థితుల్లో ఉన్నా ఎంతోమంది అభాగ్యులను అమ్మలా ఆదరిస్తూ నాన్నలా పోషిస్తున్న పాపిజెన్ని రామకృష్ణారెడ్డి భావితరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. రామకృష్ణారెడ్డి కి అవార్డు రావడం పట్ల ఆశ్రమం వాసులు, సంస్థ ఆత్మీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ర్యాలీ

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:




పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా తన ప్రాణా త్యాగం చేసినటువంటి పోలీసు అమరవీరుల గౌరవార్థం పోరుమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని యువత ,ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు, మాజీ ఆర్మీ సభ్యులు, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు ,రాజకీయ ప్రముఖులందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## మధ్యతరగతి విద్యార్థులుకు తీవ్ర నష్టం



సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

పులివెందుల అక్టోబర్ 31 ప్రభాత వార్త

వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేర కు, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వేముల మండలం నల్లచెరువు పల్లె గ్రామంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వేముల మండలం కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, వేముల మండలం జడ్పిటిసి బైపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్ల గంగాదేవి వెంకటనారాయణ, ఆధ్వర్యంలో నిర్వహించారు. నల్లచెరువు పల్లెలో ప్రజలతో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులు భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం పాలనలో మిగతా మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,గంగిరెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,జనార్ధన్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి. కంబటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ తల్లం

బద్వేలు అర్బన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మారు జన్మించిన పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ గ్రామానికి వాసవీ మాత పేరు పెడుతున్నట్టు'వాసవీ పెనుగొండ ఖిగా నామకరణం చేస్తూ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు వెల్లడించడం సంతోషకరమని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ తల్లం సుధాకర్ ఆనందం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా తల్లం సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం, ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం, ఆర్యవైశ్యులు చేస్తున్న వ్యాపారాలకు ఎక్కడ గౌరవ మర్యాదలు భంగం కలగకుండా తగిన ప్రాధాన్య ఇస్తామంటూ హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి అనేక బాటలు వేస్తూ పెనుగొండకు వాసవి మాత అమ్మవారి పేరు త్వరలో ప్రకటించడం సంతోషకరమన్నారు కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులందరు కూడా రుణపడి ఉంటారని వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి బాగవన్నారాయన మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ, వాసవి జాగృతి చైర్మన్ అండ్ ఫౌండర్ తిరువిది వేణుగోపాల్‌తో పాటు పలువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

మదనపల్లె క్రైమ్, అక్టోబర్ 31 ప్రభాతవార్త.




విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అమరులైన వారి త్యాగాలు మరవలేనివని మదనపల్లె డిఎస్పి మహేంద్ర అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మదనపల్లి పట్టణంలో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ మహేంద్ర ఆధ్వర్యంలో మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసాంఘిక శక్తులను ఎదుర్కొంటూ అమరులయ్యారన్నారు. వారి త్యాగం వృధా కాదని వారి స్ఫూర్తితో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తామనన్నారు. అనంతరం పట్టణ పురవీధుల్లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు సత్యనారాయణ, మహమ్మద్ రఫీ, రాజారెడ్డి, కళా వెంకటరమణ, ఎస్ఐలు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

దువ్వూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:



భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ ఉక్కు మనిషి అని మండల తాసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిబ్బందితో కలిసి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. సమైక్యత దేశ భవితకు మార్గం చూపడంలో అతను స్ఫూర్తిదాయకం అన్నారు. 1947లో 560కి పైగా సంస్థానాలను ఏకతాటిపై విలీనం చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 31వ తేదీన ఆయన జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకుంటారని అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ దేశ సమగ్రత కోసం పునరంకితం అవుతామని దేశ వ్యాప్తంగా పాఠశాలలోను, ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రతిజ్ఞ చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లో వేణుగోపాల్, కరీముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:



ఇటీవల సంభవించిన మొంథా తుఫాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించి ప్రభుత్వమే వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఆయన పోరుమామిళ్ల పెద్ద చెరువు కింద కొన్ని వందల ఎకరాల వరి సాగు ఈ తుఫాను కారణంగా నేల కొరిగి నష్టపోయిన రైతులతో మాట్లాడి వారిని పరామర్శించారు. అలాగే రైతులకు చేతికొచ్చిన పంట నీట మునిగిపోయి విలవిల్లాడుతున్నటువంటి పరిస్థితిని గమనించి ప్రభుత్వమే తగిన నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకొని, పంటను కోసి ఆరబెట్టినటువంటి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి సరైనటువంటి మద్దతు ధరను ప్రకటించాలని ఆయన కోరారు.

**CHANGE OF NAME**

I, SYED ABDUL KHADAR (Old Name) S/o. Syed Mohammed Mustafa, R/o 2/1069, Nagarajupeta, KADAPA-516001, YSR District, Andhra Pradesh. I changed my name to **SYED ABDUL KHADER**. Hence forth, i will be known as **SYED ABDUL KHADER**.

**CHANGE OF NAME**

I, SYED SUMAIA MUSTAFA (Old Name) D/o Syed Mohammed Mustafa, R/o 2/1069, Nagarajupeta, KADAPA-516001, YSR District, Andhra Pradesh. I changed my name to **SYED SUMIYA**. Hence forth, i will be known as **SYED SUMIYA**.

**Roc.No.260/A1/2025** **Dated: .10.2025**

**KADAPA MUNICIPAL CORPORATION**
**SEALED COVERS - CUM - OPEN AUCTION NOTICE**

An open auction conducting for leasing 48 units of open space (each measuring 3mx2m meters in ft 10x6.5 (Rs.6000/- Per Unit Total 8 Units) & 2.44mx2m meters in ft 8x6.5 (Rs.5000/- Per Unit Total 40 Units) located in front of Rajiv Park at Rajiv Marg, under the jurisdiction of Kadapa Municipal Corporation, for a period of 01 year. The Issue of the Schedule document Start Date from 31.10.2025 @10:00 AM, Receiving / Receipt of Sealed Covers from 31.10.2025 @12:00 PM, Closing time of issue of schedule document on 07.11.2025 @ 5.00 PM, Closing dated receipt of sealed covers on 10.11.2025 @ 5.00 PM, Closing dated receipt of Auction Deposit Amount (Rs.5,00,000/-) for both Open Auction and Sealed Cover bidders on 10.11.2025 @ 5.00 PM, Conduct of Open Auction on 11.11.2025 @ 04.00 PM. The sealed covers will be opened on 11.11.2025 @ 04.00 PM by the Commissioner or an authorized officer, prior to the conduct of the open auction. The minimum bid value for the open auction shall be Rs.29.76 lakhs or the highest amount among the sealed covers received for open auction whichever maximum. The deposit amount of Rs.5,00,000/-shall be remitted by way of Demand Draft (D.D.) or Banker's Cheques only, drawn in favour of the Commissioner, Municipal Corporation, Kadapa, and shall be enclosed with the auction schedule and the cost of the auction schedule of Rs.10,000/-, shall be remitted either by the way of D.D. or shape of Challan payable in the Municipal Corporation, Kadapa. The cost of auction schedule paid will be non-refundable. The Commissioner / Standing Committee of the Municipal Corporation, Kadapa reserves the right to cancel or accept the open auction without assigning any reason.

For further details or information, please contact Revenue Officer I, Revenue Section, Kadapa Municipal Corporation (9603088611) during office hours.

**Sd/- N. Manoj Reddy, B.Tech.,**
**Commissioner, Kadapa Municipal Corporation**

## కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**తంబళ్లపల్లె అక్టోబర్ 31 ప్రభాతవార్త ః**

ప్రతి విద్యార్థి కష్టపడి క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్‌రెడ్డి హిత బోధ చేశారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లి మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసి టెన్త్ విద్యార్థుల క్లాసులో అధ్యాపకుడిగా మారాడు. విద్యార్థుల విద్యా బోధన, పాఠశాల అధ్యాపకుల పనితీరు, మధ్యాహ్న భోజన సౌకర్యాలపై ఆరా తీసి టెన్త్ సబ్జెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించి సరైన సమాధానాలు రాబట్టుకున్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కష్టపడి చదివి టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసి కుకింగ్ కమిటీ తోబాటు ఆధ్యాపక బృందాన్ని ప్రశంసించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్ రెడ్డి, మోడల్ స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించండి



**తంబళ్లపల్లె అక్టోబర్ 31 ప్రభాతవార్త ః**

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యతో ఉత్తమ ఫలితాలు సాధనకు కష్టపడి చదవాలని తంబళ్లపల్లె కోర్టు న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ సూచించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె గిరిజన గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతి, బోధన సామర్థం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించి సత్ఫలితాలు సాధనకు కృషి చేయాలని అధ్యాపకులకు అదే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట గురుకుల అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి




**సిద్ధవటం అక్టోబర్ 31 ప్రభాతవార్త**

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని కమాండెంట్ కె ఆనంద రెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బెటాలియన్‌లోని కళ్యాణమండపంలో రక్తదాన శిబిరం, ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమానికి వైద్యులు నవీద్ అహ్మద్, రామనాథం, జయప్రకాష్, ప్రభంజన్, శ్రావిక హాజరై వైద్యసేవలను అందించారు. మెడికల్ క్యాంపు నందు దాదాపు 273 మంది వరకు ఆఫీసర్స్, మెన్ యొక్క కుటుంబ సభ్యులు మరియు బెటాలియన్ చుట్టూ పక్కల ప్రజలకి చిన్నపిల్లకు, వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేసారు. అనంతరం రక్తదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డిఎస్‌పి కె వెంకటరెడ్డి, యూనిట్ మెడికల్ ఆఫీసర్ దివ్యరాణి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, సిబ్బంది, యూనిట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పటేల్ జయంతి సందర్భంగా త్రీ కే రన్

**తొండూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త :**



గ్రామంలోని పోలీస్ స్టేషన్ యందు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని, పోలీసు అమరవీరుల స్మరణోత్సవాలు భాగంగా కడప జిల్లా ఎస్పీ విశ్వనాథ్ సూచనలు మేరకు, పులివెందుల డిఎస్పీ మురళి ఆదేశాల మేరకు పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకట రమణ ఆధ్వర్యంలో SI తొండూరు, వారి సిబ్బంది మరియు తొండూరు గ్రామంలోని పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రాష్ట్రీయ ఏక్తా దివాస్ రన్ ఫర్ యూనిటీ 3 రీ రన్ నిర్వహించడం జరిగినది. స్వాతంత్ర సమరంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి స్వాతంత్రాన్ని సంపాదించారు.

## పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



**రామసముద్రం,అక్టోబర్ 31 ప్రభాతవార్త**

మండలం కేసిపల్లి పంచాయతీలోని ఎంబాడి గ్రామం, మూగవాడి పంచాయతీలోని గొల్లపల్లి గ్రామం, చొక్కాండ్లపల్లి పంచాయతీలోని కనగాని, ఊలపాడు పంచాయతీలలోని నరసాపురం గ్రామాలలో శుక్రవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసీపీ మండల పార్టీఅధ్యక్షులు కేశవరెడ్డి, గెవన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త నిషార్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం, పిల్లలకు వైద్య విద్య అందించేందుకు అనుగుణంగా రాష్టంలో వైసిపి నేత జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజ్‌లను తీసుకొనిరావడం, వాటిలో 5కాలేజీలను పూర్తిగా నిర్మించడం, మిగిలిన కాలేజీలు నిర్మాణదశలో ఉండగా వాటిని ప్రభుత్వమే నిర్మించకుండా ఈ రోజుమెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో నిర్మాణం చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం,కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని పిపిపి విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేశవరెడ్డి,బీసి నాయకులు గెవన్న, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి వైస్ ఎంపిపి రమణారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీ కృష్ణారెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి జయరామి రెడ్డి, వైసీపీ మండల జనరల్ సెక్రెటరీ కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి, జిల్లా బీసీ జనరల్ సెక్రెటరీ తిమ్మయ్య, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు మస్తాన్, జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ జనరల్ సెక్రెటరీ దర్శన్ గౌడ్,వైసీపీ మండల బిసి పార్టీ అధ్యక్షులు రెడ్డివీరే గౌడ్, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు సర్దార్ బాషా, రాధారెడ్డి,మల్లి ఖార్జున రెడ్డి,యూత్ కన్వీనర్ బాలాజీ,వైసీపీ ఎస్సి నాయకులు కృష్ణప్ప, నియోజకవర్గం మాలమహానాడు నియోజకవర్గం ఇంచార్జి అంబరీష్,రఘునాథ్ రెడ్డి, కొమ్ము నారాయణ స్వామి, వైసీపీ ఎస్సి సెల్ శివ, మున్వర్ బాషా, ముక్తార్ బాషా, నాగప్ప,ఉపసర్పంచ్ దొర బాబు, పాలు డైరీ విజయ్,విజయారెడ్డి,రెడ్డి శేఖర్,కేశవ, నారాయణ,హరి,చెంగప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లె గ్రామంలో శుక్రవారం మసీద్ లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే



**రామసముద్రం అక్టోబర్ 31ప్రభాతవార్త**

మండలం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే షాజాహాన్ బాషాకు మాలేనత్తం గ్రామ టిడిపి నాయకులు మాజీ ఎంపిటీసీ సుధాకర్‌రెడ్డి రూపేష్ రెడ్డి, మహేష్ రెడ్డి టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఘనంగా పార్టీలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషా తెలిపారు. శుక్రవారం మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాలేనత్తం ఎరపసెట్టిపల్లె, చంబకూరులో అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది కింద లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ప్రతి పంచాయతి సర్పంచి, ఎంపీటీసీ,జెడ్పీటీసీ లు టిడిపి కైవసం చేసుకునేలా ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,మాజీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి,రూపేష్ రెడ్డి,సీతా రామ స్వామి బందేల శివప్ప, ప్రశాంత్ రెడ్డి,శ్రీనాథ్, మాజీ జడ్పీటిసి శివశంకర్, మునివెంకట స్వామి, కాంట్రాక్టర్ రెడ్డెప్పరెడ్డి, శివారెడ్డి, వేణుగోపాల్, గోపాలకృష్ణ, చెంబకూరు వెంకటేష్, రామూర్తి, టేకుపల్లె రమణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**తొండూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త :**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థుల కలలను చంపే యత్నం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని, అందుకోసం కోటి సంతకాల సేకరణ – రచ్చబండ కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం జగన్ పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించాలనే దృష్టితో మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని, దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తీసుకొస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంతవరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు.

## ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేము



నివాళులర్పిస్తున్న దృశ్యం

**మదనపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**

దివంగత నేత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు ప్రజలు మరిచిపోలేరని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మదనపల్లె బెంగళూరు బస్టాండులో రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకురాలు మీనా కుమారి, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్‌కే. బాషా, నిమ్మనపల్లె మండల అధ్యక్షులు ముబారక్ ఖాన్,, సోమశేఖర్, శరత్ కుమార్ రెడ్డి, రవీంద్ర, ఈశ్వరమ్మ, మహమ్మద్ అలీ, మహబూబ్ పీర్, నాగరాజు, ఖాసీం, పారెసి, పవన్, జీవన్, సయ్యద్, బానుప్రకాష్ రెడ్డి, తదితరులు హజరైనారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్దంగా పని చేసి 20 సూత్రాలు, బ్యాంకులు జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖధికారిపై విచారణ చేపట్టాలి

**ఎడ్యుకేషన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :**



జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్‌కు పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న, ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి.ఎం.ఓబులేష్ యాదవ్ వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిఈబి సెక్రెటరీని ఉపయోగించుకొని డీసీఈబి అకౌంట్లో ఉన్న డబ్బులు తన సొంత ఖర్చులకు వినియోగించారని సమాచారం ఉందన్నారు. డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ద్వారా ఇటీవల గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్లే స్కూల్ గుర్తింపు లేదంటూ నోటీసులు ఇచ్చి మూసివేయాలంటూ హుకుం జారీ చేసి కడప ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది ద్వారా వేలాది రూపాయలు ప్లే స్కూల్ యాజమాన్యం దగ్గర బేరం కుదుర్చుకున్నారన్నారు. పై అంశాలన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవినీతి అక్రమాల బాధపడుతున్న డిఈఓను ఇతర అధికారులను సస్పెండ్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుని కలిసిన ఆలయ చైర్మన్

**మదనపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



రాష్ట్ర అధ్యక్షుని సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబును శుక్రవారం మడికయల శివాలయ చైర్మన్ కొప్పుల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. యోగభోగేశ్వర దేవాలయం నూతన కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులు పి.వరప్రసాద్,కె.ప్రకాష్ నాయుడు,ఎస్ఎల్ నరసింహులు, సి.మల్లిక,బి.శివ కుమార్ టిడిపి నాయకులు చంద్రశేఖర్, జెసి రెడ్డప్ప లు కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపి దేవాలయం అభివృద్ధి చేయాలని, ఎలాంటి సమస్య ఉన్న దృష్టికి తీసుకుని రావాలని సూచన సలహాలు తెలియజేశారు.

## ఘనంగా రాష్ట్రీయ ఏకతా దివాస్ దినోత్సవం

**మదనపల్లె క్రైమ్, అక్టోబర్ 31 ప్రభాతవార్త.**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జ్ఞానాంబిక కళాశాలలో రాష్ట్రీయ ఏకతా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు కృషిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశం కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కెఎస్ రమ్య, రమేష్ బాబు, ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాలయంలో పూజలు నిర్వహణపై వివాదం

**రామసముద్రం అక్టోబర్ 31ప్రభాతవార్త**




మండలంలోని అరికెల గ్రామ పంచాయతీ చిట్టెం వారి పల్లి గ్రామంలో, ఒకే కులానికి చెందిన రెండు వర్గాల మధ్య స్థానిక రామాలయంలో పూజ నిర్వహణ విషయమై అభిప్రాయ భేదాలు తలెత్తాయి. ఇరువర్గాలు వేరువేరు పూజారులతో తామే ముందు పూజలు చేయాలని ఇరువర్గాలు పట్టుపట్టడంతో వివాదం నెలకొంది .ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రమేష్ బాబు గ్రామానికి వెళ్లి, రెవెన్యూ అధికారులు , గ్రామ పెద్దల సమక్షంలో ఇరువర్గాలతో చర్చలు జరిపి, ఇరువురి మధ్య సయోధ్య కల్పించారు. అనంతరం ఇద్దరికి ఒకేసారి పూజ చేసే విధంగా నిర్ణయం తీసుకుని, భవిష్యత్తులో గ్రామంలో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్సై రమేష్ బాబు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరద కాలువల నిర్మాణాలు..

**కడప కార్పొరేషన్ అక్టోబర్ 31ప్రభాతవార్త:**



వర్షపు నీరు సురక్షితంగా ప్రవహించేందుకు వరద కాలువలు సహాయపడతాయని, తద్వారా రోడ్లపై రాకపోవులు సాగించేందుకు నగరవాసులకు వీలవుతుందని కడప కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్నారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం కడప నగరపాలకు సంస్థలోని తన చాంబర్లో కార్యనిర్వహణాధికారి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కడప నగర అభివృద్ధిలో భాగంగా వరద కాలువల నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్మాణాలు రెండు, మూడు మాసాలలో పూర్తి అవుతాయని చెప్పారు. కడప పరమేశ్వర స్కూల్ దగ్గర బిల్డప్ వరకు15 ఫైనాన్స్ నిధులతో రూ.1.50 కోట్లతో వరద కాలువ జరుగుతుందని తెలిపారు. చౌటపల్లి నుంచి ఎస్ బి ఐ కాలనీ మీదగా బిల్డప్ వరకు రూ.2 కోట్లతో వరద కాలువ నిర్మాణం జరుగుతుందన్నారు. అలంకాన్ పల్లి సమీపంలోని దస్తగిరిపేట స్మశాన వాటికకు వర్షపు నీరు రాకుండా ఉండేందుకు, వరద నీటి నివారణ కోసం రూ.1.80 కోట్లతో వరద నీటి కాలువ నిర్మాణం జరుగుతుందని వివరించారు. విజయదుర్గకాలనీలో మరో వరద కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు.

## ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి..

**కడప కార్పొరేషన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:**



కడప నగరంలో క్లాప్ ఆటో లు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం కడప నార్త్ జోన్, ఈస్ట్ జోన్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గార్బేజ్ పాయింట్‌లలో చెత్త వ్యర్థ పదార్థాలు పూర్తిగా తీసివేసిన తర్వాత ఆ ప్రదేశంలో బ్లీచింగ్ పౌడర్ తప్పనిసరిగా చల్లాలని వర్కర్లకు తెలిపారు. క్లాప్ ఆటోలకు వెళ్లే వర్కర్లు ప్రజల వద్ద నుండి చెత్త సేకరించేటప్పుడు ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ బాల మద్దిలేటికి సన్మానం

**కడప కార్పొరేషన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త:**



సర్కిల్ ఇన్ స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి.బాల మద్దిలేటిని బేడా బుడగజంగం సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దూపం రాజు, డి. శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దూపం రాజు, డి.శ్రీరాములు మాట్లాడుతూ గతంలో వివిధ ప్రాంతాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన అనుభవం సీఐ బాల మద్దిలేటికి ఉందన్నారు. సీకే దిన్నే పరిధిలో శాంతిభద్రతలు పటిష్టం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సీఐ తమ వంతు కృషి చేస్తారని తాము నమ్ముతున్నామన్నారు. తమను సన్మానించిన బేడా బుడగజంగం సంక్షేమ సంఘం నాయకులకు సీఐ బాల మద్దిలేటి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో ఈ ప్రాంతంలో సామాజిక సామరస్యాన్ని, శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫీజు తగ్గింపుపై పున పరిశీలన చేయాలి

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



శుక్రవారం స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రం నందు టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గింపును పున పరిశీలన చేయాలనే ఉద్దేశంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనార్టీ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది. కావున నేడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహా మినాహాయింపు ఇవ్వాలని కోరారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ టి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు మరియు ప్రైవేటు ఉపాధ్యాయులకు ఈ ఫీజు భారమవుతుందని , ఈ ఫీజు విషయాన్ని పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పిటిఎల్యు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు రూ.1000 టెట్ ఫీజు చాలా భారంగా ఉందని, కచ్చితంగా తగ్గించి అందరికీ ఒకే రకంగా రూ.500గా ప్రభుత్వం ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు హిందీ ఉపాధ్యాయులు షేక్షావలి, బయాలజీ ఉపాధ్యాయులు కే.రామకృష్ణ,తెలుగు అధ్యాపకులు, డాక్టర్ పి. దస్తగిరి, బాల ఓబులేసు, కేశవ, గాలి నరసింహారెడ్డి, కెపి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం నిరంతర పోరు కొనసాగిస్తాం

**పెనగలూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**




కార్మిక హక్కుల కోసం నిరంతర పోరు కొనసాగిస్తాం మాదరాజు గంగాధర్ ఏఐటియూసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధరాజు గంగాధర్ పేర్కొన్నారు పెనగలూరులో శుక్రవారం ఏఐటియూసి 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఏఐటియూసి పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి ఆదినారాయణ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసిందన్నారు . ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసిందని, దేశంలోని అనేక పరిశ్రమలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టిందన్నారు. ఎల్.ఐ.సి లోని డబ్బును సైతం అదానీ సంస్థలోకి మళ్లించడం దుర్మార్గమన్నారు. కార్మికుల హక్కుల సాధనకు శ్రామిక వర్గం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మండల సహాయ కార్యదర్శి లక్ష్మీ నారాయణ శంకరయ్య ఆటోయూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## 5న తవ్వళ శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**నిమ్మనపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి మండలం తవళం శివాలయంలో ఈనెల 5న కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ అధికారులు తెలిపారు. 5న మధ్యాహ్నం మూడు గంటలకు కళ్యాణోత్సవం. మాడవీధుల్లో రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నవంబర్ 2న టెన్నికాయిట్ ఏంపికలు

**పులివెందుల, అక్టోబర్ 31, ప్రభాత వార్త**

నవంబర్ 2వ తేది ఆదివారం పులివెందులలోకి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు టెన్నికాయిట్ ఏంపికలు నిఋవహిస్తున్నట్లు జిల్లా అద్యక్ష కార్యదర్శులు పి.రామసుబ్బారెడ్డి , జి.వి.రమణారెడ్డి లు ఒక ప్రకటన లో తెలిపారు. ఏంపికైన వారు నవంబర్ 7వ తేది నుంచి 9వ తేది వరకు మూడు రోజుల పాటు బాపట్ల జిల్లా చీరాలలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది అని తెలిపారు. 18సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు ఈ ఎంపికల లో పాల్గొనవచ్చని తెలిపారు. రావణా చార్జీలను అసోసియేషన్ భరిస్తుందని తెలిపారు. ఏంపికలకు వచ్చే వారు ఒరిజినల్ ఆధార్ కార్డ్ తీసుకోని రావాలి కోరారు. ఇతర వివరాలను సెక్రటరీ జివి రమణారెడ్డి 91826 61748ని సంప్రదించాలని కోరారు.

## తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**బద్వేలు, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగానికి పరిహారం కింద ఎకరాకు రూ.40వేలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ డిమాండ్ చేసారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం డివిజన్ పరిధిలో 3వేల ఎకరాల వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించిన పంటనష్టాన్ని అంచనా వేయడంలో నిరక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పంటల బీమా ప్రీమియం, ఇన్సూరెన్స్ మొత్తం చెల్లిస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులే ప్రీమియం చెల్లించాలన్న ఆదేశాలు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో వైఫల్యం చెందారన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే అంశంపై కాలం చెల్లిన మ్యానువల్‌ను అమలు చేయడం దుర్మార్గమని నేలపాలైన పంటలను మార్పిడి చేసేందుకు వరికోత, వివిధ రకాల మిషన్లను ఆశ్రయిస్తే గంటకు 3500 చొప్పున ఎకరాకు పదివేల పైబడి డిమాండ్ చేస్తున్నారని దీని ప్రకారం పంటను కొయ్యాలంటే రైతుల చేతి నుండి అదనంగా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పాలక ప్రభుత్వాలు కోత మిషన్ల హయ్యర్ సెంటర్లలో అందుబాటులో ఉంచుతామని చెప్పినప్పటికీ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కడే గాని కంటిచూపు మేరకు లేవన్నారు. తక్షణమే ప్రభుత్వం రెవెన్యూ అగ్రికల్చర్ వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటల వివరాలను పూర్తిస్థాయిలో నష్టపోయిన పంటలను నమోదు చేసి రాయితీ పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్, జయరామరాజు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కురబలకోట విండో చైర్మన్‌గా జయరామిరెడ్డి

**కురబలకోట అక్టోబర్ 31 ప్రభాతవార్త**



కురబలకోట విండో చైర్మన్‌గా బి.జయరామిరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం శుక్రవారం చేశారు. కురబలకోట సింగల్ బిందు కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సభ్యులు అందరూ కలిసి రెండో చైర్మన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. డైరెక్టర్లు చామంతి రెడ్డప్ప, నాగరాజులను కూడా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్బంగా డైరెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి, రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాకు ఈ పదవి ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వైజీ రమణ, భూమిరెడ్డి, సురేంద్ర యాదవ్ ఎల్లారెడ్డి బాలకృష్ణ శ్రీనాథ్ రెడ్డి తిమ్మ రాయుడు శెట్టి సీతారాం బాబు, పూస మోహన్ రెడ్డి, షేక్ అయూబ్, డిఆర్ వెంకటరమణారెడ్డి, ముస్తఫా అధికారులు రాజశేఖర్ రెడ్డి దుర్గమ్మ ప్రవీణ్ కుమార్ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖ ఉద్యోగికి ఎన్జీజివోస్ సభ్యత్వం

**పులివెందుల ,అక్టోబర్ 31, ప్రభాతవార్త :**




నమోదు పత్రాన్ని అందుకుంటున్న నరేష్

ఎన్జీజిఓ వోస్ పులివెందుల అసోసియేషన్ సభ్యునిగా పని చేయుటకు గతంలో అసోసియేషన్ నుంచి తొలగించబడిన పులివెందుల వైద్య శాఖ ఉద్యోగి జి. నరేష్, అభ్యర్థన మేరకు కడప జిల్లా ఎన్జీజివోస్ ప్రెసిడెంట్ శ్రీనివా సులు సభ్యత్వం కల్పించారు. శుక్రవారం కడప జిల్లా ఏపీఎన్జి జివో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నరేష్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి వ్యక్తి గత కారణాల వల్ల సంఘానికి దూరంగా ఉన్నాను అని ఎన్జీజివోస్ సంఘములో పని చెయ్యాలి ఆసక్తితో గత నెలలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులుకు దరఖాస్తు పెట్టాకోవడం జరిగినదనీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నామీద నమ్మ కంతో నాకు సభ్యత్వం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఎలాంటి భాద్యతలు అప్పగించినా అధిష్టానం సూచనల మేరకు కర్తవ్యాలను నెరవేరుస్తానని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోండి

**సిద్ధవటం అక్టోబర్ 31 ప్రభాతవార్త**



పరిశుభ్రత పాటిస్తే సీజన్ వ్యాధులు దరిదాపుల్లోకి చేరవని కీటక జనిత వ్యాధులపై అవగాహన నిర్వహించారు. మండలంలోని నిర్మలగిరి కాలనీలోని ప్రజలకు శుక్రవారం మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి శివకుమార్ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సీజన వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. దోమలు ప్రారంభ దిశలో అరికట్టాలంటే నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో అపరిశుభ్రత , డ్రైనేజీ ఉంటే దోమల నిలయంగా ఉంటుందని నివారణ కొరకై అపరిశుభ్రత ప్రాంతాలు తొలగించి ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు అపరిశుభ్రత ప్రాంతాలు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ నాగమణి, హెల్త్ సూపర్వైజర్ రమణయ్య, ఎంఎల్‌హెచ్ఎస్ కళ్యాణ్, ఆరోగ్య కార్యకర్త చైతన్య, ఆశా వర్కల్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

**బద్వేలు , అక్టోబర్ 31, ప్రభాతవార్త**



బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం రాచు పల్లె వద్ద సేద్యం చేస్తున్న ట్రాక్టర్ బోల్తా అనడంతో రైతు దుగ్గల అంజిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామంలో వారికి పొలం సేద్యం చేస్తుండగా ట్రాక్టర్ నడుపుతున్న రైతు దుగ్గల అంజిరెడ్డి ట్రాక్టర్ బోల్తా పడడంతో మట్టిలో కూరుకుపోయి అక్కడికక్కడే మతి చెందినట్లు స్థానికులు తెలుపుతున్నారు.

# సోషల్ మీడియా పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలి





**మైదుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఏ.మధు మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు సైబర్ క్రైమ్ మీద అవగాహన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతకు ముఖ్య సూచనలు చేశారు. ఏ.పి.కె ఫైళ్లను మొబైల్‌లో ఇన్స్టాల్ చేయవద్దు,అపరిచితులకు మీ వ్యక్తిగత బ్యాంకు వివరాలు ఇవ్వవద్దు. ఈ కేవైసీ ఆధార్ అప్డేట్, బ్యాంక్ పేరుతో ఓటిపి అడిగే కాల్స్ నమ్మవద్దు మరియు చెప్పవద్దు,నకిలీ వెబ్‌సైట్లు,ఫేక్ ఉద్యోగ ఆఫర్లు, సోషల్ మీడియా పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలి,డిజిటల్ అరెస్ట్ మోసాలు (పోలీస్‌సి.బి.ఐ పేరుతో కాల్ చేసి బెదిరించడం)కి భయపడవద్దు దగ్గరలోని పోలీస్ స్టేషన్ సంప్రదించి సమస్య పరిష్కరించుకోండి, ఎవరికీ ఓటిపి, యూపిఐ, పిన్, డెబిట్ క్రెడిట్ కార్డు నంబర్లు చెప్పకండి,సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు/డేటా పంచుకోవద్దు,సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గవర్నమెంట్. ఇన్.వెబ్‌సైట్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు,ఈ సందర్భంగా విద్యార్థినిలకు సైబర్ నేరాల నివారణ, సోషల్ మీడియా సేఫ్టీ, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటిపి మోసాలు మరియు ఆర్.బి.ఐ మార్గదర్శకాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమానికి మైదుకూరు సీఐ రమణారెడ్డి, ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, కళాశాల సిబ్బంది మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగభూషణం కళాశాలలో ఘనంగా సర్దార్ జయంతి వేడుకలు





**బద్వేలు అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల పరిపాలన అధికారి సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు అనేక సంవత్సరాలుగా ఎన్. సి. సి. లో శిక్షణను ఇప్పిస్తున్నారని ఇందులో భాగంగా 5ఆంధ్రా గర్ల్స్ ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్ జరిగాయన్నారు .అదేవిధంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా నేడు 5ఆంధ్రా ఎన్.సి.సి. తిరుపతి బెటాలియన్ కల్నల్ అంజూ వాద్వా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు. ఇదే రోజు కళాశాలలో ఆర్మీ ఎన్రోల్మెంట్ జరగటం యాదృచ్ఛికమన్నారు. కళాశాల నుంచి 43 మంది విద్యార్థినులు ఆర్మీ ఎన్రోల్మెంట్‌కి సెలెక్ట్ అయ్యారని ఆయన తెలియజేశారు.ఈ ఎంపిక ప్రక్రియలో వాద్వాతో పాటు నాయబ్ సుబేధర్ నీరజ్ కుమార్ జిహా, హవాల్దర్ యం. రమేష్, కళాశాల ఎన్.సి.సి. సి.టి.ఓ తులసి,కళాశాల ఎన్.సి.సి. లెఫ్టినెంట్ బాల ఓబులేసు తదితరులు పాల్గొనారు.

## జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



**రాయచోటి అక్టోబర్ 31 ప్రభాతవార్త**
రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని సుమారు ఐదు వందల అరవై సంస్థానాలను విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కీ దక్కుతుందన్నారు. ప్రతి విద్యార్థి దేశ చరిత్రను, స్వాతంత్ర పోరాట యోధుల విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని అందువలన ప్రపంచ నలుమూలల నుండి విదేశీయులు, భారతీయ సనాతన సాంప్రదాయాలను తెలుసుకొని ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి.ప్రతాప్ రావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీలేరు ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ తనిఖీలు

**పీలేరు అక్టోబర్ 31 ప్రభాతవార్త;**
పీలేరు ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ తనిఖీలు చేపట్టారు. గురు, శుక్రవారాల్లో కడప ఆర్టీసీ జోన్ విజిలెన్స్ సహాయ మేనేజరు పెద్దరాజు తనిఖీలు చేపట్టారు. మొదటిరోజు తనిఖీల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండు



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

లో సౌకర్యాలు, దుకాణాలు, కార్గో కార్యాలయాన్ని తనిఖీ చేస్తూ సరకుల డెలవరీతో పాటు నిల్వ ఉన్న లగేజీలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. రెండవ రోజు శుక్రవారం గ్యారేజీలోని బస్సులు, వాటి టైరు, విభాగాలు, ఇంధన నిల్వలను, అక్కడి రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా పెద్దరాజు మాట్లాడుతూ ఆర్టీసీలో బస్సు మధ్యలో చెడిపోయినా, ప్రమాదంలో ఎవరైన మృతి చెందడం, క్షతగాత్రులు కావడం లాంటి విషయాల్లో మొదట డిపో అధికారుల బృందం ప్రమాదస్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును, అందులో డ్రైవరు తప్పు చేశాడా లేక బస్సులో సాంకేతిక లోపమా, రోడ్డు స్థితి సరిలేక ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ జరిపి ఉద్యోగిపై చర్యలు తీసుకుంటారన్నారు. అలాంటి చర్యలను కూడా విజిలెన్స్ తనిఖీలు చేసి, గ్యారేజీ సిబ్బందిలోపం ఉన్న పక్షంలో సోకాజ్ ఇస్తామని దాంతో పాటు శాఖ పరంగా శిక్షణకు పంపడంతో పాటు డ్రైవరు తప్పని తేలితే అతన్ని కూడా శిక్షణకు సంపుతారన్నారు. కొన్ని సందర్భాల్లో ఉద్యోగి ఇంక్రిమెంట్లో కోత పెట్టే అవకాశం ఉందని తెలియజేశారు. తనిఖీలో గ్యారేజ్ ఎంఎఫ్ హరినాథరెడ్డి, నరసింహారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి ప్రభుత్వం నుండి అందని సాయం





**పులివెందుల అక్టోబర్ 31, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పులివెందుల మున్సిపాలిటీకి ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందడం లేదని మున్సిపాలిటీలోని సామాన్యప్రజలపై పెను భారం లేకుండా చూడాలని పన్నులను పెంచి ఇబ్బందులకు గురిచేయవద్దని మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్హాల్లో మున్సిపల్ కమీషనర్ రాముడు అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వంచారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ తోపాటు మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ హాఫీజ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎజెండా చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధాయం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సకాలంలో ఇంటిపన్నులు, ఇతర పన్నులను చెల్లించే విధంగ చూడాలన్నారు. సామాన్య ప్రజలపై భారంలేకుండా చూడాలన్నారు. అమాంతంగా ఇన్నుపన్నులు 33శాతం జీఎస్టీ తగ్గిస్తామని చెప్పి పెంచితే ఇబ్బందులు పడుతారన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లో సమస్యలు ఉంటే ఆవార్డులోని కౌన్సిలర్కు తెలియజేయలన్నారు. యూజీడీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పగిలిపోయిన యూడీడీ మూతలను ఏర్పాటు చేయాలన్నారు. వీధిలైట్ల నిర్వహణ చేపట్టాలన్నారు. మంచినీటి సమస్యతలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

## థీమ్ పార్కులో ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు



శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అంకురార్పణ ఊరేగింపు

**రాజంపేట,అక్టోబర్ 31 ప్రభాతవార్త**
పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుని థీమ్ పార్కులోనే తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సాయంకాలం యజమాన సంకల్పం, విశ్వక్సేన ఆరాధనము, యాగ సంకల్పం, రక్షా బంధనము, వాస్తు హోమం, పంచగవ్య ప్రోక్షణం, మృత్యంగ్రహణం, అంకురార్పణ కార్యక్రమాన్ని టిటిడి వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంకురార్పణంలో భాగంగా విశ్వక్సేన ఆరాధనం, యాగ సంకల్పం, భగవత్పుణ్యాహం, రక్షాబంధనం, వాస్తు హోమం, పర్యగ్నికరణము, పంచగవ్యప్రోక్షణం, మృత్యుంగ్రహణం, ధ్వజ కుంభారాధనములు, అఖండ దీపస్థాపనము, యాగమంటపబలి, మంగళహారతిలను ఆగమోక్తంగా నిర్వహించారు.నవంబర్ 3వ తేదీ వరకు పలు వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. నవంబర్ 01వ తేదీన మహాకుంభ స్థాపన, జలాధివాసం, నవంబర్ 02వ తేదీన మూర్తి హోమం, స్నపన తిరుమంజనం, శయ్యాధివాసం చేపడుతారు.నవంబర్ 03వ తేదీన ఉదయం 04 గం.టల నుండి 05 గం.ల లోపు విగ్రహ ప్రతిష్ట, అష్టబంధన సమర్పణం, ఉదయం 09 గం.లకు మహా పూర్ణాహుతి, తదుపరి మహాకుంభాప్రోక్షణ, ప్రాణ ప్రతిష్టా న్యాసములు, ప్రథమ కాలారాధనం జరుగనుంది. సాయంత్రం6 గంటలకు శ్రీనివాస కల్యాణం వేడుకగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవోలు ఎ. శివప్రసాద్, ఏ. ప్రశాంతి, ఏఈవో బాలరాజు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ కార్పెంటర్స్ దినోత్సవ సందర్భంగా ఘనంగా టెసా సలాం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**
నేషనల్ కార్పెంటర్స్ దినోత్సవ సందర్భంగా భారతదేశ యొక్క నెంబర్ వన్ ప్యానల్ యాక్షన్ టెస్సా సంస్థ టెస్సా సలాం అనే నినాదాన్ని కార్పెంటర్స్‌కు అంకితం చేస్తూ శుక్రవారం ఎస్‌కే గ్రాండ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్పెంటర్లను గౌరవించడానికి కంపెనీ చేపట్టిన టెస్సా సలాం ఉపక్రమాన్ని ఆయన వివరించారు. టెస్సా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ అగర్వాల్ కార్పెంటర్స్ పట్ల మన ప్రగాఢమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ ఈ వార్షిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెక్క పరిశ్రమకు వడ్రంగులు వెన్నముక అని వారి నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను గొప్ప స్థాయిలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్ష అని తెలిపారు. కార్పెంటర్స్ దినోత్సవాన్ని మరింత అర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారని భవిష్యత్ సంవత్సరాల్లో వేడుకలను మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎండి వెల్లడించారు. పరిశ్రమ మరియు సమాజానికి వడ్రంగుల యొక్క ముఖ్యమైన సహకారాన్ని తెలియజేస్తోందన్నారు. కార్పెంటర్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను జోడిస్తూ యాక్షన్ టెసా సరికొత్త నినాదంతో టెస్సా సలాం వీడియో విడుదల చేసింది అన్నారు. ఈ హస్త కళాకారులు ఇంటీరియర్ లను రూపొందించడంలో మరియు ఫంక్షన్ హాల్ లివింగ్ స్పేస్ లను రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు పరిశ్రమకు వారి అనివార్య సహకారాన్ని నొక్కి చెబుతుందని అన్నారు ఈ వీడియో వివిధ ప్రాంతీయ భాషలలో కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు దేశవ్యాప్తంగా కృతజ్ఞత సందేశం ఉన్న వడ్రంగులకు చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కంపెనీ పంపిణీదారుడు రాయల్ టింబర్ డిపో యజమాని ఎస్ కరీముల్లా మరియు కంపెనీ ప్రతినిధులు పెద్ద ఎత్తున కార్పెంటర్లు పాల్గొన్నారు.



## ఘనంగా నేషనల్ యూనిటీ డే




విద్యార్థులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

**మదనపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**
పట్టణ సమీపంలోని పుంగునూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నేషనల్ యూనిటీ డే (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశ ఐక్యత, సఖ్యత,జాతీయ సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన విద్యార్థులను ఆత్మనిర్భర్ భారత్ భావనను ఆచరణలోకి తీసుకురావాలని, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా. పి. రాయుడు మాట్లాడుతూ సరదార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన ఐక్యతా మార్గం యువతకు ప్రేరణగా నిలవాలని అన్నారు. హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ టి. అమరనాథ్ రెడ్డి విద్యార్థులలో దేశభక్తి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ముందుండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. అరుణ్ కుమార్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి యూనిటీ రన్ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఐక్యత, స్నేహభావం, దేశభక్తి స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం - ఆత్మనిర్భర్ భారత్ సందేశాన్ని ప్రజల్లోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ పోటీలకు మదనపల్లి విద్యార్థిని

**మదనపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**



సెప్టెంబర్‌లో తిరుపతి జిల్లా నాయుడుపేట లో జరిగిన 16 ఏళ్లలోపు అమ్మాయిలు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు అన్నమయ జిల్లా నుంచి నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న తన్మయ ఉత్తమ ప్రతిభ గానూ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. నవంబర్ 18వ తేదీ నుంచి ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆర్‌డిటి అనంతపురం లో నిర్వహిస్తున్న టైర్ 1 జాతీయ జూనియర్ బాలికల ఛాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్ తరపున జట్టు పాల్గొంటారని జిల్లా అధ్యక్ష కార్యదర్శి దిలీప్‌కుమార్, మురళీధర్ తెలిపారు. తన్మయి తండ్రి మురళీ మోహన్ రాజు, తల్లి విజయలక్ష్మి తల్లి తండ్రులు ఉపాధ్యక్షుడు జాన్ కమలేష్, జి సాగర్, సంయుక్త కార్యదర్శులు మహేంద్ర నాయక్ ,క్రీడా భారతి కార్యదర్శి నరేష్‌బాబు, కోచ్ మహేంద్ర, అభిలాష్ అభినందించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీధర్ కు కార్యదర్శి డేనియల్ ప్రదీప్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసారు.

## సాంకేతిక విద్యతో మెరుగైన ఉపాధి అవకాశాలు




కంప్యూటర్ శిక్షణలో పాల్గొన్న విద్యార్థునులు

**మదనపల్లి అక్టోబర్ 31 ప్రభాతవార్త**
సాంకేతిక విద్యతో విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని గుడ్ విల్ కంప్యూటర్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని చంద్ర కాలనీ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రిన్సిపాల్ టి.మల్లీశ్వరి ఆదేశాల మేరకు ఒకేషనల్ ట్రైనర్ జయనందిని ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా సొసైటీ కాలనీ నందు గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు అనుకున్న స్థాయిలో అందుబాటులో లేని కారణంగా సాంకేతిక విద్యకు ప్రాధాన్యత పెరిగిందన్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేషనల్ కోర్సులను ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశ పెట్టాయన్నారు. విద్యార్థులు పాఠశాలస్థాయి నుండే విద్యతోపాటు సాంకేతిక విద్యపై పట్టు సాధించాలన్నారు. విద్యార్థులలో శాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి శ్రీ గుడ్ కంప్యూటర్స్ సిద్ధంగా ఉందన్నారు. కావున విద్యార్థులు కంప్యూటర్ విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఒకేషనల్ టీచర్ జయ నందిని మాట్లాడుతూ శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ సాంకేతిక విద్యలో జిల్లాలో అగ్రగామి సంస్థలలో ఒకటిగా ప్రసిద్ధి గాంచిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తమ పాఠశాల విద్యార్థినులు కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచుకున్నారని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా అధ్యాపకులు హరిత కుమారి, స్వాతి, శారద, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**ప్రొద్దుటూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త**
క్యాట్ మొదటి లెవెల్ పరీక్షల్లో ప్రొద్దుటూరు పట్టణం బొల్లవరంలోని శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచి 225 మంది 2వ లెవెల్ కు ఎంపికైనట్లు చైతన్య విద్యాసంస్థల ఏజీఎం నాగిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 90, ఫిజిక్స్‌లో 50 కెమిస్ట్రీలో 85 మంది విద్యార్థులు 2వ లెవల్ కు అర్హత సాధించినట్లు తెలిపారు. పతిష్టమైన పాఠ్యప్రణాళిక అత్యంత నైపుణ్యం కలిగిన బోధన విద్యార్థుల కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఇంతటి ఘన విజయం సాధించడానికి వీలైందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హైందవి ఐకాన్ ఇన్చార్జి సుధాకర్ సి బ్యాచ్ ఇంచార్జ్ డీన్ వినయ్ ప్రైమరీ ఇంచార్జ్ వరలక్ష్మి నాగేంద్ర మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీకి విద్యార్థులు ఎంపిక

**సుండుపల్లె, అక్టోబర్ 31, ప్రభాతవార్త :**



సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినీ విద్యార్థులతో రాజ్యాంగంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండే విధంగా వ్యాసరచన, ఉపన్యాసం,క్విజ్ పోటీలను పోటీలను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి నాగార్జున ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంపతి వెంకటరమణ భారత రాజ్యాంగంపై మండల స్థాయి పోటీలను నిర్వహించి నియోజకవర్గ స్థాయికి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని గగన,మడితాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ కై నాథ్,రాయవరం ఉన్నత పాఠశాల నుండి విక్రమ్ లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జె.విజయ్ కుమార్, దేవలనాయక్, హరి కుమార్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లపల్లి కాంతమ్మ భౌతికాయానికి నివాళులు



**రాయచోటి టౌన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు ఓంశాంతి నగర్ లో కుట్లపల్లి లక్ష్మీపతి తల్లి కొట్లపల్లి కాంతమ్మ మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి భౌతికాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జాతీయ రహదారి పనులు త్వరగా చేపట్టాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్. తులసి రెడ్డి

**రాజంపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త**
కడప - రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనులకు మోక్షం ఎప్పుడు కలుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రశ్నించారు.రాజంపేట నియోజకవర్గ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూల భాస్కర్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాలా ముఖ్యమైన రహదారి అని,చెన్నై ముంబై మహా నగరాలను కలిపే రహదారి అని, నిరంతరము రద్దీగా ఉంటుందని, తరచూ ప్రమాదాల సంభవిస్తుంటాయని అన్నారు. ప్రస్తుతం ఇది రెండు వరుసల రహదారిగా ఉందని ,దీనిని నాలుగు వరుసల రహదారిగా గాని ,ఆరువరుసుల రహదారిగా గాని విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. రెండేళ్లయినా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించేటట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల, ఆకస్మిక వరదల వల్ల 2021 నవంబర్ 19న ప్రాజెక్టు తెగిపోయినా ఇంకా అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణ పనులు చేపట్టకపోవడం శోచనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా అతిగతి లేదనీ విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు మీద దృష్టి సారించి త్వరిత గతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో పిసిసి సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్, ఒంటిమిట్ట మండలాధ్యక్షులు గంటా గురవయ్య, నందలూరు మండలాధ్యక్షులు రమేష్, రాజంపేట మండలాధ్యక్షులు తణుకు మహాదేవయ్య ,అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలకు 100 బస్తాలు బియ్యం వితరణ

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 31 ప్రభాతవార్త :**



కార్తీక మాసం సందర్భంగా అనంతగిరి నందు కార్తీక మాస హిందూ వనభోజనాలను ఓంకార క్షేత్రంలో ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హిందూ వనభోజన కార్యక్రమాన్ని నవంబర్ 02 ఆదివారం రోజు వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ మాసంలో ఓంకార క్షేత్రంలో వనభోజన కార్యక్రమాలను హిందూ బత్తులందరూ వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారు. ఈ వనభోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీని ప్రముఖ స్థానిక బిజెపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి అభినందిస్తూ ఆ కార్యక్రమం నిర్వహణ కోసం భక్తుల భోజన సౌకర్యం కోసం 100 బస్తాల బియ్యం ప్యాకెట్లను పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి వితరణ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం సహకరించిన పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి ని శ్రీ ఓంకార ఆలయ అభివృద్ధి కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతగిరిలోని శ్రీ ఓంకార క్షేత్రంలో నవంబర్ రెండో తేదీ ఆదివారం వైభవంగా జరుగుతుందని ప్రజలందరూ పాల్గొని ఆ శివయ్య అనుగ్రహం పొందాలని అభివృద్ధి కమిటీ వారు పలువురు ప్రజలకు ఆహ్వానం పలికారు. అలాగే పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, అర్బన్ సిఐ లింగప్ప, ఎస్ఐ సత్యనారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ,బాలాజీ గ్రూప్ ఎండి కె.వి సుబ్బారావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, పలువురు నాయకులు పుర ప్రజలందరికీ వనభోజనాల ఆహ్వాన పత్రికను అందజేశారు.



## వాలీబాల్ క్రీడా పోటీలలో మండల విద్యార్థి

**ముద్దనూరు,అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయి అండర్ 17 బాలుర విభాగంలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పాఠశాలలో శనివారం నుంచి మూడవ తేదీ సోమవారం వరకు నిర్వహించే బాలుర వాలీబాల్ క్రీడా పోటీలలో మండల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి శివరామయ్య ఎంపికైనట్లు అర్హత పత్రాన్ని విద్యార్థికి శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేష్ అందించినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగినటువంటి వాలీబాల్ క్రీడలలో పాఠశాల పిఈటి హారిఫ్ మహమ్మద్ ఆధ్వర్యంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, హర్షించారు.

## ఆలయ ద్వారబంధన ప్రతిష్ట

**రాజుపాలెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ సంజీవరాయ స్వామి నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం గర్భగుడి ద్వార బంధన ప్రతిష్టా కార్యక్రమం ఆగమ శాస్త్రాను సారం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జి.ఎల్ నారాయణరెడ్డి, ఈఓ వెంకటరమణ ప్రత్యేక పూజలు నిర్వహించి ద్వారబంధన ప్రతిష్టా కార్యక్రమంను నిర్వహించారు. ఈ పుణ్యక్షేత్రంలో శ్రీ సంజీవరాయ స్వామి పురాతన ఆలయం స్థానంలో నూతనంగా రూ.3కోట్ల 55లక్షతో నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, అశోక్ మహారాజా రెడ్డి, నరసింహారెడ్డి, సుజారాణి, అచ్చమ్మ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.